క్లుప్తంగా

వరి పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

తల్లాడ: మండలంలోని కుర్నవల్లిలో పలువురు రైతులు వెదజల్లే విధానంలో సాగు చేసిన వరి పొలాలను వైరా కేవీకే శాస్త్రవేత్తలు సోమవారం పరిశీలించారు. అనంతరం రాజేంద్రనగర్‌లోని వరి పరిశోధన సంస్థ రాజేంద్రనగర్, ఎస్‌బీఐ సంస్థ ఆధ్వర్యాన నిర్వహించిన సమావేశంలో శాస్త్రవేత్తలు వి.చైతన్య, ఫణిశ్రీ మాట్లాడారు. నేలలు, విత్తనాలు, ఎరువులు, కలుపు సమస్య, చీడపీడలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏఈఓ త్రివేణి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్, అజయ్, రైతులు అయిలూరి వెంకటకోటారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, యేసు తదితరులు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులతో ఫౌండేషన్ సభ్యులు

కొణిజర్ల: ఆదియోగి పరమేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యాన హైదరాబాద్‌లో నిర్వహించిన మూడో రాష్ట్ర స్థాయి పోటీల్లో కొణిజర్ల మండలం అన్నవరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు పతకాలు సాధించిన విద్యార్థులు త్రిశాంత్, బిందు, హర్షనందన్, హర్షిత్‌తోపాటు కోచ్ లేడిబోయిన ఝాన్సీలక్ష్మిని గ్రామస్తులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న అంజన్ బాబు

మధిర: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మండల పరిధిలోని ఆత్కూర్ శ్రీనిధి స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. కొత్తగూడెంలో జిల్లాస్థాయి అండర్-14 బాలుర, బాలికల కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ 9వ తరగతి విద్యార్థులు నాగ అఖిల్, మౌనిక, కార్తిక అత్యంత ప్రతిభ కనపరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల కరస్పాండెంట్ అంజన బాబు మాట్లాడారు. విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చందు, వ్యాయామ ఉపాధ్యాయుడు శివ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలకు..



అరుణ్‌తేజ్‌తో మాస్టర్ బాలకృష్ణ

పెనుబల్లి: మండలంలోని వీఎం బంజర్ టైగర్ కరాటే స్కూల్ విద్యార్థి అరుణ్‌తేజ్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యాడు. అంతేకాక నవంబర్‌లో గోవాలో జరగనున్న వరల్డ్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలకు కూడా ఎంపికయ్యాడని వెల్లడించిన కరాటే స్కూల్ నిర్వాహకులు జ్యోతి శ్రీకాంత్, మాస్టర్ ఆర్.బాలకృష్ణ ఆయనను అభినందించారు.

ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలపై విచారణ

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి సొసైటీ ద్వారా 2020లో చేపట్టిన ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయనే ఫిర్యాదులతో సోమవారం విచారణ చేపట్టారు. కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస్‌కుమార్ చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. 2020లో వరి ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా సిబ్బంది మూడు కిలోల నుంచి 5కిలోల మేర తరుగు తీయడంతో నష్టం జరిగిందని రైతులు చేసిన ఫిర్యాదులపై ఆరా తీశారు. అయితే, ట్యాబ్ ఆపరేటర్ అనారోగ్యంతో పొరపాటు జరగగా, తరుగు తీసిన ధాన్యానికి సైతం రైతుల అకౌంట్లలో డబ్బు జమ అయిందని సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి తెలిపారు. అంతేతప్ప ఎలాంటి అక్రమాలు జరగలేదని, కావాలనే కొందరు తప్పుడు ఫిర్యాదులు చేశారని చైర్మన్, సీఈఓ ఒగ్గు నరసింహారెడ్డి వెల్లడించారు.

బెంచీలు వితరణ

మధిరరూరల్: మండల పరిధిలోని ఇల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోమవారం పాఠశాల పూర్వ విద్యార్థి దుగ్గినేని భాస్కరరావు సుమారు రూ.73 వేలు విలువ గల డెస్క్ బెంచీలను వితరణగా అందజేశారు. దుగ్గినేని వెంకయ్య జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన ఈ బెంచీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని దాతలు కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రషీద్, ఉపాధ్యాయులు సంగయ్య, భక్షి తదితరులు పాల్గొన్నారు.

‘సుడా’ పరిధిలోకి మధిర

- కొన్నేళ్ల క్రితం నగర పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్
- ఇప్పుడు ‘సుడా’లో చేర్చడంతో వేగంగా అభివృద్ధికి అవకాశం



మధిర పట్టణ వ్యూ

మధిర: మధిర నియోజకవర్గాన్ని స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(సుడా) పరిధిలోకి చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జీఓ జారీ చేసింది. మధిర నియోజకవర్గంలో మొత్తం 91 రెవెన్యూ గ్రామాలను ‘సుడా’పరిధిలోకి చేర్చగా.. మధిర మండలంలోని 20రెవెన్యూ గ్రామాలతో పాటు ముదిగొండ మండలంలో 19, చింతకాని మండలంలో 10, బోనకల్ మండలంలో 18, మధిర మండలంలో 20, ఎర్రుపాలెం మండలంలో 24 గ్రామాలు ఉన్నాయి. మధిర మండలంలోని జాలిముడి, మల్లారం, రొంపిమల్ల, యండపల్లి, సిరిపురం, వంగవీడు, కృష్ణాపురం, ఆత్కూరు, నక్కల గరుబు, మాటూరు, నాగవరప్పాడు, సిద్ధినేనిగూడెం, నిధానపురం, దెందుకూరు, ఖమ్మంపాడు, తొండల గోపవరం, తొర్లపాడు, రాయపట్నం, ఇల్లూరు, చిలుకూరు జాబితాలో గ్రామాలు ఉన్నాయి. తద్వారా అభివృద్ధి వేగంగా జరుగుతుందని భావిస్తున్నారు.

ఏడేళ్ల తర్వాత విలీనం..

2017 అక్టోబర్ 24న ఏడు మండలాలు, 46 గ్రామాలతో ఆనాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం స్తంభాద్రి అర్బన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (సుడా) ను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల తర్వాత మరో 279 గ్రామాలను ‘సుడా’ పరిధిలోకి ప్రస్తుత ప్రభుత్వం తీసుకొచ్చింది. గతంలో గ్రామపంచాయతీగా ఉన్న మధిరలో మడుపల్లి, ఇల్లెందులపాడు, అంబారుపేట గ్రామ పంచాయతీలను విలీనం చేస్తూ నగర పంచాయతీగా ఏర్పాటుచేశారు. అనంతరం జిలుగుమాడు గ్రామపంచాయతీని విలీనం చేస్తూ మధిరను మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, మధిర నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మల్లు భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి దక్కడంతో నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామపంచాయతీలకు సరిపడా నిధులు లేకపోవడంతో అభివృద్ధి జరగకపోవడంతో భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకొని ‘సుడా’పరిధిలోకి తీసుకువచ్చారు. తద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి మెరుగైన అవకాశముంటుందని భావిస్తున్నారు.

విద్యుత్ అధికారుల పొలం బాట



రైతులకు అవగాహన కల్పిస్తున్న డీఈ బండి శ్రీనివాసరావు

మధిర: మండలంలోని దేశినేనిపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో పంట పొలాల్లో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. మోటార్ కెపాసిటర్ అమర్చుకోవడం వలన కలిగే లాభాలు, ఆటో స్టార్టర్ల వలన కలిగే నష్టాల గురించి వివరించారు. వైరా డివిజన్ డీఈ బండి శ్రీనివాసరావు రైతులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మధిర పట్టణ సెక్షన్ ఏఈ ఎస్.అనీల్ కుమార్, ఫోర్‌మెన్ రఘు, లైన్ ఇన్‌స్పెక్టర్ మాధవరెడ్డి, అసిస్టెంట్ లైన్ మెన్ రాజు, రైతులు పాల్గొన్నారు.

- వైరారూరల్: మండలంలోని గరికపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో సోమవారం వైరారూరల్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకట సాయి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అసిస్టెంట్ లైన్‌మెన్ పాషా, రైతులు పాల్గొన్నారు.
- ఎర్రుపాలెం: మండలంలోని పెద్దగోపవరం గ్రామంలో సోమవారం విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఈఈ జి.అనూష మాట్లాడారు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ చీనా, లైన్ ఇన్‌స్పెక్టర్ మౌలానా, లైన్‌మెన్ నారాయణరెడ్డి, సిబ్బంది వెంకటేశ్వర్లు, వంశీ, పలువురు రైతులు పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా కుటుంబరావు



చెరుకుమల్లి కుటుంబరావు

కొణిజర్ల: సీపీఎం కొణిజర్ల మండల కార్యదర్శిగా మండలంలోని చిన్నమునగాలకు చెందిన చెరకుమల్లి కుటుంబరావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. సోమవారం చిన్నమునగాలలో నిర్వహించిన సీపీఎం మండల మహాసభలో కుటుంబరావుతో పాటు మరో 20మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

కల్లూరులో.. మాదాల



మాదాల వెంకటేశ్వరరావు

కల్లూరు: మండలంలోని తక్కూరు వెంకటాపురంలో నిర్వహించిన సీపీఎం 9వ మండల మహాసభలో.. సీపీఎం మండల కార్యదర్శిగా మాదాల వెంకటేశ్వరరావు రెండోసారి ఎకగ్రీవంగా ఎన్నియ్యారు. ఈ ఎన్నిక సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి, జిల్లా కమిటి కార్యవర్గ సభ్యుడు మాదినేని రమేష్, జిల్లా కమిటీ సభ్యుడు చలమల విఠల్ సమక్షంలో నిర్వహించారు. మాదాలతో పాటు కమిటీ సభ్యులుగా మరో 11మందిని ఎన్నుకున్నారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా చందర్‌రావు



పసుమర్తి చందర్‌రావు

కల్లూరురూరల్: ఆర్యవైశ్య మహాభ ఖమ్మంజిల్లా అధ్యక్షుడిగా కల్లూరుకు చెందిన పసుమర్తి చందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఖమ్మంలోని ఆర్యవైశ్య భవనంలో జరిగిన ఎన్నికల్లో చందర్‌రావు ఎకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి దోసపాటి వెంకటేశ్వరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా చందర్‌రావుకు రాష్ట్ర మంత్రులు తుమ్మల, పొంగులేటి, భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే రాగమయి, దయానంద్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పసుమర్తిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 21 మండలాలకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

అధికారులకు సన్మానం

మధిర: మధిరలో నూతనంగా ఏర్పాటు చేసిన సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభోత్సవం, కోర్టు నూతన భవనాల శంకుస్థాపన కార్యక్రమం విజయవంతం కోసం కృషితో పనిచేసిన మండల అధికారులను సోమవారం మధిర బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం తహసీల్దార్ రాంబాబు, సీఐ మధు, కమిషనర్ సంపత్ కుమార్, ఆర్‌అండ్‌బి ఏఈ రాంబాబు, విద్యుత్ శాఖ ఏఈ అనీల్ కుమార్ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోజడ్ల పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు మోహన్ దాసు, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, గోపాల్, జనార్దన్ రావు, జగన్ మోహన్‌రావు, రవి, సతీష్ పాల్గొన్నారు.

మిస్ట్ కళాశాలలో వర్క్‌షాప్ ప్రారంభం

సత్తుపల్లిరూరల్: స్థానిక మదర్‌థెరిస్సా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్‌షాప్‌ను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ ప్రారంభించారు. మూడురోజుల పాటు జరిగే వర్క్‌షాపులో మోటార్ వి.సాయిపన్, బైనోవిజన్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో డేటాసైన్స్, మిషన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎంవీ.రామచంద్రరావు, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, సీఎస్సీ విభాగం అధినేత పి.మారేశ్వరరావు, వర్క్‌షాపు కోఆర్డినేటర్ సీహెచ్ రాజా జాకబ్, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

చింతకాని: మండలంలోని చిన్నమండవ మున్నేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను జగన్నాధపురం వద్ద పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి అనుమతి లేకపోవడంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

పరామర్శ..

ఎర్రుపాలెం: మండలంలోని ములుగుమాడు గ్రామానికి చెందిన ఖరీదు చిట్టెమ్మ ఇటీవల మృతి చెందగా సోమవారం ఆమె కుటుంబ సభ్యులు దశదినకర్మ నిర్వహించారు. కార్యక్రమానికి జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావులు హాజరై ఆమె చిత్రపటానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మధిర ఏఎంసీ మాజీ చైర్మన్లు నాగేశ్వరరావు, రామకృష్ణ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సాంబశివరావు, మాజీ వైస్ ఎంపీపీ రామకోటేశ్వరరావు తదితరులున్నారు.

నివాళి..

ముదిగొండ: మండలంలోని వల్లబికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండ రామారావు (55) గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. దీంతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్‌బాబు, నాయకులు రామారావు మృతదేహాన్ని సందర్శించి, పూలు చల్లి నివాళులు అర్పించారు.

దోపిడీ రహిత సమాజానికి కృషి



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

కల్లూరురూరల్: దోపిడీ రహిత సమాజానికి సీపీఐ కృషి చేస్తుందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని తాళ్లూరు వెంకటాపురంలో నిర్మించిన సీపీఎం కార్యాలయ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ ప్రాంతంలో సీపీఎం అభివృద్ధికై మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కట్టా వెంకటనర్సయ్య, చింతలపూడి జగ్గయ్య, సర్వనేని పుల్లయ్యలు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలుకు పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థల దాతలు పోచారం సొసైటీ చైర్మన్ అంజయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విటల్, నాయకులు భాస్కర్‌రావు, రమేష్, అజయ్‌కుమార్, కల్లూరు, పెనుబల్లి మండలాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ‘డయల్ యువర్ డీఎం’

సత్తుపల్లిటౌన్: ప్రయాణికుల సమస్యలు తెలుసుకునేందుకు మంగళవారం డయల్ యువర్ డీఎం నిర్వహిస్తున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ డీఎం యు.రాజ్యలక్ష్మి తెలిపారు. డిపో పరిధిలోని ప్రయాణికులు మంగళవారం సాయంత్రం 4నుండి 5 గంటల వరకు తమ ఫిర్యాదులు, సలహాలు, సూచనలకు 99592 25962 నంబర్‌కు తెలియచేయాలని సూచించారు. కాగా, హైదరాబాద్‌లో ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా పార్శిళ్లను ఇంటి వద్దకే చేరవేస్తున్నట్లు డీఎం యు.రాజ్యలక్ష్మి తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలో హైదరాబాద్‌కు పార్శిళ్లు బుక్ చేసే వారు పూర్తి చిరునామాతో పాటు పిన్‌కోడ్ నంబర్లు తెలియచేయాలని, పూర్తి వివరాలకు 91542 98585 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ఎమ్మెల్యేను కలిసిన విద్యుత్ శాఖ అధికారులు

వైరా: వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను సోమవారం వైరా డివిజన్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఈఈ బి.శ్రీనివాసరావు, వైరా సబ్ డివిజన్ ఏడీఈ కిరణ్‌కుమార్, వైరా టౌన్ ఏఈ సుందర్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఫోర్‌మెన్ సేతురావు, వైరాటౌన్ లైన్‌మెన్ కర్లకంటి శ్రీనివాసరావు, వైరాటౌన్ అసిస్టెంట్ లైన్‌మెన్ బి.నెహ్రూ ఉన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

వైరా: ఖమ్మంలో నవంబర్ 3న నిర్వహించే సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి రావాలని కోరుతూ.. సోమవారం టీఎన్జీఓస్ వైరా యూనిట్ నాయకులు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్‌లకు ఆహ్వానం అందించారు.

కాంగ్రెస్‌లో చేరిక

సత్తుపల్లి: కిష్టాపురం మాజీ ఎంపీటీసీ తుంబూరు కృష్ణారెడ్డి సోమవారం రాత్రి స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈయనతో పాటు వంద కుటుంబాలు నారాయణపురం నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో డి.కేశవరెడ్డి, రామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రంగారెడ్డి, జి.గోపిసురేష్ పాల్గొన్నారు.

నారాయణపురంలో..

బోనకల్: మండలంలోని నారాయణపురంలో సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కరివేద సుధాకర్ ఆధ్వర్యంలో సీపీఎం, బీఆర్‌ఎస్ నుంచి పలు కుటుంబాలు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆమె కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిపల్లి కిశోర్, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, తమ్మారపు బ్రహ్మయ్య పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వం పెరిగింది..

తల్లాడ: ఖమ్మం జిల్లాలో బీజేపీ సభ్యత్వం గణనీయంగా పెరిగిందని రాష్ట్ర బీజేపీ దళిత మోర్చా కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు అన్నారు. సోమవారం తల్లాడలో 19వ బూత్‌లో సభ్యత్వం కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. బీజేపీకి అనుహ్య స్పందన లభిస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటరామారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగులు, కృష్ణారావు, కిరణ్, నరేష్ పాల్గొన్నారు.

కిష్టారం ఓసీలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

సత్తుపల్లిరూరల్: మండలంలోని కిష్టారం ఓసీలో సోమవారం విజిలెన్స్ వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మేనేజర్ బి.రామకృష్ణ హాజరై మాట్లాడుతూ.. ఈ వారోత్సవాలు సోమవారం నుంచి నవంబర్ 3వ తేదీ వరకు పాటించటం జరుగుతుందన్నారు. అనంతరం ఉద్యోగులతో సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అడిషనల్ మేనేజర్ ఏసుబాబు, ఇంజనీర్ మాధవరావు, యూనియన్ ప్రతినిధులు ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ కిషోర్, ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ బాలాజీ, సంక్షేమాధికారి విజయ్‌సందీప్, కిష్టారం ఓసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



సత్తుపల్లిటౌన్: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్/పెనుబల్లి/కల్లూరు/తల్లాడ: సత్తుపల్లి సమీపాన అయ్యగారిపేట, పెనుబల్లి మండలంలోని కుప్పెనకుంట్ల, కల్లూరు మండలం పుల్లయ్య బంజర్‌లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు తల్లాడలోని కాటన్ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటుచేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం ప్రారంభించారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లిస్తున్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతేతప్ప దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు. అలాగే, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయా గ్రామాల్లో కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇక అలాగే, పెనుబల్లి అయ్యప్ప ఆలయంలో మాలధారులకు బిక్ష ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ చైర్మన్లు దోమ ఆనంద్‌బాబు, బాగం నీరజా చౌదరి, తహసీల్దార్లు గంటా ప్రతాప్, వనజ, పులి సాంబశివుడు, ఎంపీడీఓలు అన్నపూర్ణ, చంద్రమౌళి, చంద్రశేఖర్, ఏఓలు రాజు, తాజుద్దీన్, రూప, శ్రీనివాసరావు, ఏపీఎంలు నాగపుల్లారావు, వెంకట్రామారావు, ప్రత్యేకాధికారి నర్సింహారావుతో పాటు రాజబోయిన కోటేశ్వరరావు, చల్లగుండ్ల కృష్ణయ్య, గాదె చెన్నారావు, పసుమర్తి విశ్వనాథ్, శీలం వెంకటేశ్వరరెడ్డి, పోతురాజు కిషోర్, వి.వెంకటేశ్వరరావు, కీసర శ్రీనివాసరెడ్డి, అలుగోజు చిన్నస్వామి, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, గుర్రం శ్రీకాంత్, వీరారెడ్డి, దిరిశాల నరసింహారావు, ప్రభాకర్ చౌదరి, మచ్చా వెంకటేశ్వరరావు, వి.శ్రీను, ప్రసాద్, నర్సింహారావు, కమల్ పాషా, వేణు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మోతాదుకు మించి ఎరువులు వేయొద్దు..



మిర్చి తోటను పరిశీలిస్తున్న ఏఓ బాలాజీ

కొణిజర్ల: మిర్చి పంటలో మోతాదుకు మించి ఎరువులు వాడొద్దని అధిక ఎరువుల వాడకం వల్ల తెల్లదోమ, పచ్చదోమ ఉధృతి పెరుగుతుందని మండల వ్యవసాయాధికారి డి.బాలాజీ అన్నారు. సోమవారం కొణిజర్లలో ఆయన మిర్చి తోటలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధ్య మైనంత వరకు పై పాటు ఎక్కువగా చేసుకోవాలన్నారు. దీని వల్ల భూమి గుల్ల వారి నీరు పోషకాలు అధికంగా తీసుకుని మొక్క ఏపుగా పెరుగుతుందన్నారు. మిరపలో దోమ ఉధృతి కనిపిస్తే జిగురు అట్టలు ఎకరానికి 50 వరకు ఏర్పాటు చేసుకోవాలని.. తెల్లదోమ, నల్లతామర పురుగు కనిపిస్తే రసాయన మందులు పిచికారీ చేసుకోవాలన్నారు. రెండు మూడు మందులు కలిపి పిచికారీ చేయవద్దని.. బయో మందులు అస్సలు కొట్టవద్దన్నారు.

పాఠశాలకు ఫ్యాన్లు వితరణ



ఫ్యాన్లు అందజేస్తున్న దృశ్యం

వైరా: వైరాలోని సీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో కార్యాలయ సబార్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్న యాస కృష్ణకుమారి గడల సత్యనారాయణ జ్ఞాపకార్థం రూ.7 వేలు విలువ చేసే ఫ్యాన్లు, సిబ్బందికి లంచ్ బాక్సులను మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు చేతుల మీదుగా అందజేశారు. హెచ్‌ఎం మాధవరావు, ఉపాధ్యాయులు ఉపేంద్రరావు, శ్రీనివాసచారి, గృహలక్ష్మి, పద్మజ, సుజాత, పుష్ప, సునీత, సైదా, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఐసీ ఏజెంట్ల నిరసన

మధిర: జీవిత బీమా ఏజెంట్ల, పాలసీదారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. సోమవారం జీవిత భీమా ఏజెంట్స్ సమాఖ్య మధిర శాఖ ఆధ్వర్యంలో మధిర జీవిత భీమా కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. మధిర బ్రాంచ్ ఏజెంట్స్ అసోసియేషన్ స్థానిక ఎల్‌ఐసీ కార్యాలయంలో నూతన వ్యాపార లావాదేవీలు చేపట్టకుండా, పాలసీలు చేయకుండా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మధిర బ్రాంచ్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పత్తిపాటి కృష్ణారావు, సెక్రటరీ నరేష్ బాబు, ఉపాధ్యక్షులు రంగారావు, కార్తీక్ సుందర్, శ్రీనివాస రావు, నారాయణ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, కోటేశ్వరరావు, లక్ష్మి నరసింహారావు పాల్గొన్నారు.

డీఏలు విడుదల చేయాలి

సత్తుపల్లిరూరల్: ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీవీ నాగమల్లేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మదర్‌థెరిస్సా విద్యాలయంలో నిర్వహించిన టీఎస్ యూటీఎఫ్ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎ.నర్సిరెడ్డిని గెలిపించాలని కోరారు. సమావేశంలో సత్తుపల్లి ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు, నాగేశ్వరరావు, శ్రీనివాస్‌ల తదితరులు పాల్గొన్నారు.

వినతుల వెల్లువ..



చింతకాని: కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

కలెక్టర్‌కు వినతి..

కొణిజర్ల: భారీ డంపర్లు తిరగడం వల్ల రోడ్డు ధ్వంసమైందని రోడ్డు మరమ్మతులు చేయడంతో పాటు డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ.. తనికెళ్ల వాసులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు వినతిపత్రం ఇచ్చారు. గ్రీన్‌ఫీల్డు రహదారి నిర్మాణానికి తనికెళ్ల సమీపంలోని గుట్టల నుంచి మట్టి తోలకాలు చేశారని దీనికి తోడు పలు వెంచర్ల నిర్వాహకులు భారీ డంపర్లతో మట్టి తోలకాలు చేపట్టడం వల్ల రోడ్డు దెబ్బతిన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘంజిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, తనికెళ్ల నాయకులు వెంకటేశ్వరరావు, పీవీ రావు, రామకోటయ్య తదితరులున్నారు.

దళితబంధు విషయమై..

చింతకాని: దళితబంధు పథకం రెండో విడత నిధులను విడుదల చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కొండా గోపి కోరారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో బీజేపీ నాయకులు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో దళితబంధు పథకం సుమారు 800 కుటుంబాలకు అమలు కావాల్సి ఉందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వచ్చే నెలలో దళితబంధు పథకం సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చినకృష్ణ, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామారావు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు..

కారేపల్లి: పంటలకు మద్దతు ధర కల్పించాలి కోరుతూ.. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పత్తి క్వింటాకు మద్దతు ధర రూ.10వేలు, మొక్కజొన్న రూ.4వేలు ఇవ్వాలని, వరి ధాన్యానికి రూ.4వేలు, మిర్చి, పసుపు, చెరుకు తదితర పంటలకు మద్దతు ధర కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఆరెల్లి కృష్ణ, నాయకులు శ్రీనివాసరావు, శివనాయక్, రాంసింగ్, వెంకన్న, నాగమణి, శిరీష, సత్యం తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి జన్మదిన వేడుకలు

తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానులు రక్తదానం, అన్నదానం చేయడంతో పాటు.. పేదలకు నిత్యావసరాలు, దుస్తులు, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. మనసున్న మారాజు పొంగులేటి శీనన్న అని తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా: ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు కేక్ తినిపిస్తున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్



మధిర: వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు రాంబాబు, తదితరులు



సత్తుపల్లి: కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి, దయానంద్